# 11

# "నేను వయోవృద్ధుడనని ఎవరంటారు?"

## (2 రాజులు 1)

ఏలీయా జీవితానికి సంబంధించిన ఒక చిన్న సంఘటన గురించి 2 రాజులు 1 అధ్యాయంలో చెప్పబడింది. రెండవ అధ్యాయాన్ని వదలి అవతలకు దాటి పోదామన్నట్టు మనం శోధింపబడవచ్చు. అది ఏలీయా జీవితం గురించి అతడు సుడిగాలిలో ఎంతో అద్భుతంగా పైకెత్తబడటం గురించి ఉంది. కాబట్టి ఆ ఆలోచనను మనం మూడు కారణాల కోసం విడమరచి విశ్లేషిద్దాం: (1) మనం గనుక 2 రాజులు 1 అధ్యాయాన్ని విడిచి పెట్టామంటే మన పాఠ్య సరళి క్రమాన్ని అర్థాంతరంగా వదలిపెట్టినట్టవుతుంది. (2) ఈ అధ్యాయంలో ఏలీయా జీవితం మీదవున్న కొన్ని పాఠాలు యితర విభాగాల్లో లభించవు. ఈ పాఠాలు మనకెంతో ముఖ్యమైనవి గనుక ప్రత్యక్షంగా దేవుడే మన కోసం వ్రాసినాడు. (3) గడచిన పాఠాల్లో మనం అక్కడ కూడా అసంపూర్తిగా మిగిల్చిన చాలా సంఘటనలు సందర్భాలు యిప్పుడు మనం పూర్తిగా సమీకరిద్దాం.

యిక్కడ ముగ్గురు వ్యక్తులను గురించి చూద్దాం. యిద్దరు మన పాఠ్యభాగంలో కనిపిస్తారు. మూడవ వ్యక్తి మన ప్రేక్షకుల్లో దొరికి పోతాడు. ఈ చివరి వ్యక్తిని చూస్తూ మన పాఠాన్ని కొనసాగించుకొందాం.

### ఉత్తర ప్రాంతపు ఇశ్రాయేలీయుల తిరుగుబాటు పరిపాలకుడు (1:1-9)

ఏలీయా దాదాపు ఇరవై సంవత్సరాలు హోరాహోరీగా పోరాడిన అహాబు కాదండోయ్ ఆ తిరుగుబాటు పరిపాలకుడు, అతడు అహాబు కుమారుడు (బహుశ అహాబు పెద్ద కొడుకైయుండవచ్చు) అహజ్యా అయి ఉండవచ్చును. అహజ్యా చేసిన మూడు కార్యాల గురించి తెలుసుకుందాం.

*అహజ్యా గతాన్ని అలక్ష్యం చేసాడు.* అతని కథంతా 1 రాజులు గ్రంథం చివరి భాగంలో ప్రారంభమవుతుంది:

> ఈ ప్రకారము రాజు మరణమై షోమ్రోనునకు కొనిపోబడి షోమ్రోనులో పాతిపెట్టబడెను. (వేశ్యలు స్నానము చేయుచుండగా) ఒకడు ఆ రథమును షోమ్రోను కొలనులో కడిగినప్పుడు యెహోవా సెలవిచ్చిన మాటచొప్పున కుక్కలు వచ్చి అతని రక్తమును నాకెను. ... అహాబు తన పితరులతో కూడ నిద్రించగా అతని కుమారుడైన అహజ్యా అతనికి మారుగా రాజాయెను (1 రాజులు 22:37, 38, 40).

అహజ్యా గతాన్నుండి ఎంతో నేర్చుకొనవలసి ఉంది. తను చిన్నప్పటినుండి ఏలీయా

గురించిన కథలు వింటునేవున్నాడు: మూడున్నర సంవత్సరాల కరువు; కర్మెలు పర్వతం మీద అగ్ని అనుభవం, బయలు ప్రవక్తల నరమేధం; నాబోతు ద్రాక్షాతోట సంఘటనలవల్ల తన తండ్రిపై దిగివచ్చిన శాపం, మూడు సంవత్సరాల తరువాత వచ్చిన భయంకరమైన పరిణామాలు. అయినప్పటికి, అతనేమి నేర్చుకున్నట్లు లేదు.

> అహాబు కుమారుడైన అహజ్యా యూదారాజైన యెహోషాపాతు ఏలుబడిలో పదునేడవ సంవత్సరమందు షోమ్రోనులో ఇశ్రాయేలును ఏలనారంభించి రెండు సంవత్సరములు ఇశ్రాయేలును ఏలెను.[1] అతడు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించి, తన తలిదండ్రులిద్దరి ప్రవర్తనను, ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడైన నెబాతు కుమారుడగు యరొబాము ప్రవర్తనను అనుసరించి ప్రవర్తించుచు వచ్చెను (1 రాజులు 22:51, 52).

అతడు కూడ "అతని తండ్రి మార్గంలో" నడిచాడు, అతని తండ్రిలో ఉన్న బలహీనతలన్ని అతనికబ్బినవి. ముఖ్యమైన విషయమేమంటే అతడు, "అతని తల్లి మార్గంలో ... నడిచాడు." బైబిలంతటిలో యిలా చెప్పబడటం యిదే మొదటిసారి. అతని తల్లియైన యెజెబెలు యింకా రాజభవనంలోనే జీవిస్తుంది. అతడు కూడ "యరొబాము మార్గంలో" నడిచాడు. ఇశ్రాయేలు ఉత్తర రాజ్య మొదటి పరిపాలకుడైన యరొబాబు విగ్రహారాధనను ప్రవేశపెట్టి ఇశ్రాయేలును అదోగతిపాలు చేశాడు. "అతడు బయలు దేవతను పూజించుచు, వానికి నమస్కారము చేయుచు, తన తండ్రి చేసిన క్రియలన్నిటి చొప్పున జరిగించుచు, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు కోపము పుట్టించెను" (53 వచనం).

యిక సమస్యలు తలెత్తాయి: "అహాబు మరణమైన తరువాత మోయాబీయులు ఇశ్రాయేలు వారిమీద తిరుగబడిరి" (1:1).[2] మోయాబు ఎంతో కాలంగా ఇశ్రాయేలీయుల అధికారం క్రింద ఉన్నవారు;[3] ఇప్పుడు వారు తిరిగి తమ స్వాతంత్ర్యాన్ని పొంది[4] మోయాబీయులు నిల్పిన ప్రతిష్ఠాత్మక శిలాఫలకం వారు స్వాతంత్రానికై ఎలా పోరాడినారో ఆ పోరాటంలో ఇశ్రాయేలు ఎలా ఓడిపోయిందోనన్న విషయం వెల్లడి చేస్తుంది. వారిరువురి మధ్య జరిగిన యుద్ధంలో ఏడువేలమంది ఇశ్రాయేలీయులు మరణించారు. స్త్రీలు పిల్లలు బానిసలుగా పట్టబడినారు. దైవ ప్రేరేపణగల గ్రంథకర్త తన వివరణలో ఈ తిరుగుబాటు పాలకుని కొద్ది హయాంలోనీ ముగింపులో జరిగిన ఒక్క సంఘటన గురించి వ్రాయడానికెంతో మనసు పెట్టియున్నాడు.

*అహజ్యా ఆ గొప్ప వైద్యుని కించపరచినాడు:* "అహజ్యా షోమ్రోనులోనున్న తన మేడగది కిటికిలోనుండి క్రింద పడి రోగియాయెను" (2ఎ వచనం). ఒక నిశ్చయమైన విషయమేమంటే అహజ్యా రాజధాని నగరంలో, తన రాజనగరులో ఉన్నాడు. అతడు తన భవనం యొక్క పై అంతస్తులో కిటికిలో బార్లగా తెరచుకొని. ఈ కిటికీలు అల్లిక నగషీపనులతో తొలచిన చెక్క దానినుండి సమాంతరంగా రంధ్రాలు మరో విధంలో అది చాటుమాటుగ ఉండడానికి కూడ ఎంతో అందంగా హుందాగా నిర్మాణం చేయబడివుంది. బహుశ అహజ్యా ఒక కిటికీ దగ్గర ప్రక్కకు జోగి కూర్చుని యుండవచ్చు. అతడు అల్లిక పనికి ఆనుకొనియున్నందున ఆ బరువుకు ఆ అల్లిక తడిక ఊడి కిందపడిపోవడం జరిగింది, కాని వెంటనే చావలేదు, బాగా క్షతగాతుడైనాడు మంచాన పడ్డాడు.

మరి దేవుని నమ్మశక్యమైన ఉద్దేశాలను వివరించేవాణ్ణంటూ నేను చెప్పుకోవడం లేదు.[5] కాని యిక్కడ అహజ్యా ఈ విధంగా ప్రమాదవశాత్తు పడడం అతడు యెహోవా వైపు

మళ్ళడానికేమోనని నా ఆలోచన. "నేను శ్రమనొందుట నా మేలుకే," కీర్తనకారుడు, "నీ కట్టడలు నేను నేర్చుకొనుటకే" అంటున్నాడు (119:71). అతడు తన్ను తాను తెలుసుకోడానికి, తన పరిస్థితిని గుర్తించడానికి అది అదునైన సమయం – కాని అతడు అలాకూడ పరివర్తన చెందలేదు.

*దానికితోడు,* ఆ గొప్పదైన వైద్యుని కించపరచాడు. "మీరు ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్దకు పోయి "ఈ వ్యాధి పోగొట్టుకొని నేను స్వస్థపడుదునో లేదో విచారించుడని" దూతలను పంపెను (2బి వచనం). "బయల్జెబూబు" అనేది ఒక సంయుక్త పదం. దీనిలో మొదటిది "బయలు" అని బట్టబయలుగా తేలుతుంది. యెజెబెలమ్మ ప్రవేశపెట్టిన దేవుడు. వీటి యొక్క అర్థం "ప్రభువు" లేక "దేవుడు" అని. రెండవ భాగం "జెబూబు" అని, దాని క్రియా రూపక భావాన్ని చూస్తే "ఇటు అటు తిరుగులాడుచు, ముందుకు వెనక్కు ఊగుకుంటూ వికారంగ ప్రవర్తించుట." దీని నామవాచక అర్థం చూస్తే ఈగ అని అర్థమిస్తుంది. కాబట్టి "బయల్జెబూబు" అంటే ఒక మాటలో చెప్పాలంటే "ఈగల ప్రభువు" అని. (ఈ రోజుల్లో యువతరం ఈలాంటి పేరుగల నవల చదవడం మంచిదేమో అనిపిస్తుంది.[6])

బయలును ప్రకృతి యొక్క దేవుడు అనుకునేవారు. బయల్జెబూబు అంటే స్థానికుల ఆలోచన ఏమంటే, ఈగలను కంట్రోల్ చేసేవాడు లేదా ఈగల పరిపాలకుడు. యిక ఈ మాట అసలు వినసొంపుగా లేదు గదూ! మరి ఈగ అంటే ఎంత చిన్న జీవం.[7] దాన్నెంతో సుళువుగా తోలివేయవచ్చు లేదా ఏదైనా మందు జల్లి చంపవచ్చు. ఈ ఈగ బెడద మనకు తెలియందేమికాదు గదా. మన దగ్గర శ్యానిటరీ వాళ్ళు ఈగలను నాశనం చేయడం కోసం ఎన్నెన్ని శ్రద్ధలు వహిస్తున్నారో చూస్తున్నాం గదా. మందులు జల్లడం; కిటికీలకు తెరలు, యింకా యింకా ఎన్నెన్నో.

ఒకసారి ఒక విజిటింగ్ ప్రీచర్‌గారి గురించి ఒక చిన్న కథ చెప్పబడింది. ఆయనగారు భోంచేస్తు ఒక చిన్న పిండివంట వంక వ్రేలుపెట్టి చూపించాడు, "ఇదిగో యిది ఎండి పోయిన 'ఫలం' " అని చెప్పాడు. వెంటనే అతనిని విందుకు పిలిచిన ఆమె, "ఈగలు ముసిరాయి అని తోలివేయబోతుంది." వెంటనే అతను అమ్మా "అది పిండివంట కాదు" అది "సీతాఫలం" లేదు అది ఒక తీపి పిండివంట అన్నాడు.

నేను ఆస్ట్రేలియాకు మిషనెరీగా వెళ్ళినప్పుడు అక్కడ నేను చాలా గ్రామాలలో ఈగలు కుప్పలు కుప్పలుగా ఉండడం వల్ల కొంత యిబ్బంది పడవలసివచ్చింది. ఎక్కడ తడి మురికి ఉంటే అక్కడ వాలతాయి ఈ జీవాలు. తడివుంటే వాలతాయి అంటే మనిషి కళ్ళు ముక్కు నోరు లేక శరీరంలో ఎక్కడ చెమట వుంటే అక్కడ వాలతాయి. ఒక సారి నేను ఆస్ట్రేలియా సిటిలో ఒక ప్రాంతంలో ఎండాకాలం యువకుల మధ్య జరిగే సభలో నేను ఒక స్పీకర్‌గా వెళ్ళినాను. ఆ రోజు నన్ను నడిపిస్తూ మీటింగుకు తీసుకొని వెళుతున్న కుర్రవాడి బనీను చెమటతో తడసి వాసన కొట్టడం నేను చూచాను. యిక అతని తెల్ల బనీను వెనుక నల్లటి ఈగలు కుప్పలు కుప్పలుగ కమ్ముకొని ఉండుట చూచాను. అది ఎంత ఘోరంగా ఉంటుందో ఊహించుకొనండి మరి. ఆ సీన్ ప్రేక్షకులందరి ముందు తన చేతులు ఊపుతూ తన ముఖానికి దగ్గరలో చేతులు ఊపడం గమించినట్లయితే, తన ముఖాన్ని (ఈగల భారినుండి కాపాడుకోడానికే సుమా) "అది ఆస్ట్రేలియా అభివందనం అంటారు."

యిక్కడ బయల్జెబూబు అంటే మనకు ఏం అర్థమవుతుందంటే, ఎప్పుడూ విసికించే

దేవుడు, తెగుళ్ళ దేవుడు – లేదా (సమానంగా ముఖ్యమైనది) విసికించడం మాన్పే వ్యక్తి అని అనవచ్చు. క్రొత్త నిబంధన సమయం వచ్చేసరికి ఈ "బయల్జెబూబు" మూఢ నమ్మకాలు నమ్మే ప్రజల హృదయాలను ఆకట్టుకొన్నది. మత్తయి 12:22–28లో యేసు ప్రభువు దెయ్యాన్ని వెళ్ళ గొట్టడం గురించి ప్రస్తావించబడింది. ఆయన అద్భుతం చేశాడు అని పరిసయ్యులు నమ్మడం యిష్ట పడకపోయినా నమ్మాల్సివస్తుంది. అందుకు వాళ్ళేమంటున్నారంటే, "దెయ్యములకు అధిపతియైన బయెల్జెబూలువలననే" అన్నారు (మత్తయి 12:24). బయల్జెబూల్ అనేవాడు సైతానని లేదా సైతాను ప్రధాన శిష్యుడని పిలువబడినాడు, అతని పేరు స్వస్థతకు సన్నిహితంగా ఉందన్నారు.

మధ్యధరా సముద్ర తీరాన ఫిలిష్తీయుల పట్టణమైన ఎక్రోనులో బయల్జెబూబు యొక్క విగ్రహం కనుగొనబడింది. అహజ్యా తన ఆరోగ్య పరిస్థితి మెరుగున లేదని గమనించి, అసలు తన రోగంనుండి విముక్తుడు కాగలడా లేదా అన్న సంగతిని బయల్జెబూబు ప్రవక్తలను అడిగి రమ్మని వర్తమానికులను పంపించాడు. ఇది ప్రభువు నామాన్ని ప్రజలందరిలో అప్రతిష్ఠకు గురిచేసింది. ఇశ్రాయేలుకు అందరి వైద్యులకంటె గొప్ప వైద్యుడున్నాడని ఆయనొక్కడు మాత్రమే అహజ్యాను శరీరరోగంనుండి ఆత్మీయ రుగ్మతలనుండి పూర్తిగా బాగుచేయగల సమర్థుడు.

> యెహోవా దూత తిష్బీయుడైన ఏలీయాతో ఈలాగు సెలవిచ్చెను – నీవు లేచి షోమ్రోనురాజు పంపిన దూతలను ఎదుర్కొనబోయి యిట్లనుము – ఇశ్రాయేలువారిలో దేవుడన్నవాడు లేడనుకొని ఎక్రోను దేవతయైన బయల్జెబూబునొద్ద మీరు విచారించబోవుచున్నారా? (3 వచనం).

యిక్కడ KJV అనువాదంలో, "ఇది *కానిది* ఇశ్రాయేలు దేవుడు *లేనందు*వల్లనా ... ?" (నొక్కి చెప్పింది నాది.) అది చాలా అసహ్యంగా ఉంది, కాని ఆదిలోవున్న వాక్య భాగం అలా ఉందిమరి. ఇక్కడ రెండు వ్యతిరేక పదాలు వాడడం అనేది ఆ విషయాన్ని నొక్కి చెప్పడానికోసం: "నీవు ఇశ్రాయేలులో దేవుడు లేడని అంటున్నావు. లేడు ఒక్కడు కూడ లేడు – నీవు ఎక్రోను దగ్గరకెళ్ళాలన్న మాట!"

అహజ్యా ప్రశ్నలకు ఏలీయా జవాబివ్వాల్సివుంది: "కాగా యెహోవా సెలవిచ్చునదేమనగా, నీవెక్కిన మంచము మీదనుండి దిగిరాకుండ నీవు నిశ్చయముగా మరణమవుదువు అని ఏలీయా వారితో చెప్పివెళ్ళెను" (4ఎ వచనం). యిక్కడ "కాబట్టి" అనేమాట ఉందికాబట్టి దానికి, పరిస్థితులు గనుక వేరుగా ఉన్నట్లయితే, రాజు గనుక యెహోవాను వేడుకున్నట్లయితే, తన్ను తాను తగ్గించుకున్నట్లయితే అతని ఆరోగ్యం బాగుపడియుండేది – అతని కఠిన హృదయంవల్ల చస్తాడు.

దేవుని వర్తమానికుడు ఏమి చేయమని చెప్పినాడో దాన్ని చేశాడు ఏలీయా (4బి వచనం).

*అహజ్యా ప్రవక్తను బెదిరించడానికి ప్రయత్నించాడు.* "తరువాత దూతలు రాజునొద్దకు వచ్చిరి 'మీరెందుకు తిరిగి వచ్చితిరని' [అహజ్యా] వారినడిగెను" (5 వచనం). ఈ వర్తమానికుడు ఎక్రోను వరకు యింకా వెళ్ళ లేదు కూడ, "ఏం జరుగుతుంది?" అని అడుగుతున్నాడు.

> వారు – ఒక మనుష్యుడు మాకు ఎదురుపడి – మిమ్మును పంపిన రాజునొద్దకు తిరిగిపోయి అతనికి ఈ సంగతి తెలియజేయుడి – యెహోవా సెలవిచ్చునదేమనగా – ఇశ్రాయేలులో దేవుడన్నవాడు లేడనుకొని ఎక్రోను దేవతయగు బయల్జెబూబునొద్ద విచారణచేయుటకు నీవు దూతలను పంపుచున్నావే; నీవెక్కిన మంచముమీద నుండి దిగి రాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు అని అతడు పలికెనని వారు చెప్పగా – మిమ్మును యెదుర్కొనవచ్చి యీ మాట చెప్పినవాడు ఏలాంటివాడని రాజు అడిగెను (6, 7 వచనాలు).

వారు జవాబిచ్చారు, "అతడు ఒంటినిండ రోమములుగలవాడు,[8] నడుముకు తోలు దట్టి ధరించియుంటాడు." వారు గనుక అతనెవరో తెలుసుకొనివుంటే యిక నోరు మూసుకొని వ్యవహరించే పని లేదు. "తిష్బీయుడైన ఏలీయా" అని అహజ్యా అంటున్నాడు (8 వచనం). అంటే యింకా బహుశ యిలా అనివుంటాడు, "ఆ ముసలాడు యిక్కడిక్కడే తచ్చిట్లాడుతున్నాడు. ఎప్పుడో ఐదారు సంవత్సరాల క్రితం అతని గురించి విన్నాను. ఇప్పటికి చచ్చివుంటాడని కూడ అనుకున్నాను. అబ్బే! బతికే నిక్షేపంలావున్నాడు, అదిగాక తనకు సంబంధించిన విషయాలు కానప్పటికి అనవసరంగా అన్నిట్లో తల దూర్చుచున్నాడు."

ఇది దేవుడు అహజ్యా మారుమనస్సు పొందడానికి యిచ్చిన మరో అవకాశం. దైవ వర్తమానికుడు దేవుని సందేశంతో పంపించబడినాడు, ఆ సందేశ సారాంశం అన్నిటికంటె బహు భయంకరమైనది, అదే మరణం గురించినది. ఒకవేళ ఆ సందేశం విన్న వ్యక్తి గనుక ఒక్క క్షణం ఆగి ఆ సందేశాన్ని గురించి ఆలోచించలేక పోయాడంటే యిక అంతే సంగతులు. అదేంటో గాని ప్రస్తుతం అంత ఊపురాలేదు. గమనించినట్లయితే ఆ విషయం అహజ్యాను కోపపడునట్లు చేసింది. "వెంటనే రాజు ఏబదిమందికి అధిపతియైన ఒకనిని వాని యేబదిమందితోకూడ ఏలీయా యొద్దకు పంపెను" (9ఎ వచనం). "ఎవరో ఒకరు చస్తారు," అని రాజు అన్నాడు, "ఆ వ్యక్తిని నేను కాదు!"

## ఉత్తర ఇశ్రాయేలులోని శక్తివంతుడైన ప్రవక్త (1:9-17)

వారు వృద్ధుడైన ఏలీయాను కనుగొన్నప్పుడు, "అతడు కొండమీద కూర్చుని యున్నాడు" (9బి వచనం). సంవత్సరాలు గడిచిపోయాయి కాబట్టి అతడు "వృద్ధుడైన ఏలీయా." అహాబు, యెజెబెలులతో ఇరవై లేక అంతకంటె ఎక్కువ సంవత్సరాలకు పైగా పోరాడినాడు. యిక ఇప్పుడు, యెజెబెలు ఆమె కుమారుడైన అహజ్యా. ఏలీయా వృద్ధుడైనాడు. తల, పెద్ద గడ్డం తెల్లబారి పోయింది. అప్పటిలాగ నిటారుగా నిలబడలేక పోతున్నాడు. ఆ రోజుల్లాగ రాజు రథానికంటె వేగంగా పరుగెత్తినట్లు యిప్పుడు పరుగెత్త లేకపోతున్నాడు. ప్రస్తుతం అతడొక వృద్ధుడు. కొండమీద కూర్చున్నాడు ఏ రోజైనా మరణించవచ్చు, ఈ లోకాన్ని విడిచిపెట్టవచ్చు (రెండవ అధ్యాయం చూడు). అతని విషయం మరింతగా బాధపడనవసరం లేదు. ఇప్పటికి అతనొక శక్తివంతుడైన ప్రవక్త. ఇశ్రాయేలులో దేవుని మనిషి. ఇప్పటికి దేవుని పక్షంగా నిలిచిన "ఏకైక సైన్యం." ఇప్పటికి అగ్ని మండే వ్యక్తి అతను.

ఉత్తర ఇశ్రాయేలులోని శక్తివంతమైన ఈ ప్రవక్త యొక్క మూడు లక్షణాలను గూర్చి మనం గమనిద్దాం.

*ఏలీయా దేవుని చిత్తాన్ని బయలుపరచాడు,* ఆ విషయాన్ని మనం కూడ బాగా గ్రహించాము. ఆ సమయంలో ఏలీయా ఎక్కడ జీవిస్తున్నాడో ఏమో గాని దేవుడు

మాట్లాడినప్పుడు అతడు వెళ్ళడానికి సంసిద్ధుడైనాడు. దేవుని దూత వచ్చి అతనికొక సందేశాన్ని యిచ్చి అది ప్రకటించమని చెప్పియున్నాడు, ఏలీయా అలాగే తెలియజేశాడు, అది అతని జీవితాన్ని సంక్షిప్తంగా తెలియజేస్తుంది.

*ఏలీయా దేవుని పనిని చేశాడు:*

> అధిపతి యెక్కి, అతని సమీపమునకు పోయి - దైవజనుడా,[9] నీవు దిగిరావలెనని రాజు ఆజ్ఞాపించుచున్నాడనెను. అందుకు ఏలీయా నేను దైవ జనుడనైతే అగ్ని ఆకాశమునుండి దిగివచ్చి నిన్ను నీ యేబదిమందిని దహించును గాక అని యేబదిమందికి అధిపతియైన వానితో చెప్పగా, అగ్ని ఆకాశమునుండి దిగి వానిని వాని యేబదిమందిని దహించెను (9బి, 10 వచనాలు).

ఏలీయా కర్మెలు పర్వతం మీద యున్నప్పుడులా అగ్ని మరలా దిగివచ్చింది. ఈ వృద్ధునికి యింకా శక్తి సామర్థ్యాలు ఏమి తగ్గలేదు. జోసీఫస్ అనే గ్రంథకర్త ఆ అగ్ని గొప్ప ఉరుములవలెవుంది అంటున్నాడు.[10] అది ఏమిటో ఏమో గాని అది భూమిపై ఏబది ఒక్క చోట్ల ఉన్న భాగాన్ని మాడ్చి మశాణం చేసింది. ఆ మాడ్చిన స్థలంలో ఒక్కొక్క చోట ఒక్కొక్క మనిషి యున్నట్లున్న చోటు మాడ్చిన యాభై ఒక్క స్థలాలు ఉన్నాయి.

రాజు తన పాఠాన్ని నేర్చుకున్నాడా? లేదు, లేదు అతడింకా ఏబది ఒక్కరిని మరలా పంపించాడు (ఇతని వాలకం చూస్తే ఎలావుందంటే, ఒక "ధైర్యశాలి"లాంటి సైన్యాధికారి గనుక తన సైన్యాలను ఒక జట్టు తర్వాత మరో జట్టును కేవలం వధించబడడానికి పంపిస్తూనే మరో ప్రక్క "మేము చిట్టచివరి వ్యక్తి వరకు పోరాడుతునేవుంటాం" అని అంటునట్లున్నది కదూ!)

ఈ దళనాయకుడు ఆ మాడిమసైన శవాల బుగ్గిగుండ దాటుకుంటు ఎక్కడలేని శకలు పడుకుంటూ అడుగులేసుకుంటూ వస్తున్న ఈ ప్రవక్తను సమీపించడము మీ మనసుల్లో చిత్రరూపకాన్ని ఊహించుకుంటే మంచిదని నా యిష్టం. ఆ ప్రవక్తతో మాట్లాడడానికి ముందు గుటకలేసుకుంటూ నిలిచి ఉండడం అయినా ఎక్కడ లేని ధైర్యాన్ని పుంజుకొంటూ "దైవజనుడా, త్వరగా దిగి రమ్మని రాజుగారు ఆజ్ఞాపిస్తున్నాడనెను" (11 వచనం). యిక్కడ "త్వరగా" అనే మాట వాడబడడం గమనించండి. అంటే "రాజుగారు కూడ ఒట్టి పిచ్చాడు అయినట్లు" గమనించగలం! ఎందుకంటె దళాధిపతి, "వెంటనే దిగిరమ్మని!" చెప్పాడు.

> అందుకు ఏలీయా - నేను దైవజనుడనైతే అగ్ని ఆకాశమునుండి దిగివచ్చి నిన్ను నీ యేబదిమందిని దహించునుగాక అని చెప్పగా, ఆకాశమునుండి దేవుని అగ్ని దిగి వానిని వాని యేబదిమందిని దహించెను (12 వచనం).

ఇక్కడ మరికొంత సమాచారాన్ని సేకరించుకొందాం, "ఆకాశంనుండి *దైవాగ్ని* దిగివచ్చింది." యిక్కడ రచయిత ఏలీయా చేసిన కొన్ని విషయాలను బట్టి అతన్ని నిందిస్తున్నాడు - అంటే, అతను 450 మంది బయలు ప్రవక్తలను చంపినందుకు - అది సరే మరి 102 మంది చావునుబట్టి అతన్నేమైన నిందించగల్గినారా. "పాపం వాళ్ళేం చేశారు అధికారుల సూచనలకు విధేయత చూపించారంతే," ఒక భక్తిపరుడు అంటున్నాడు, పైనుండి దిగివచ్చిన అగ్ని *ఏలీయాది* కాదు, అది కేవలం దేవుని యొక్క దహించు అగ్ని అని అందరూ

గ్రహించాలి. ఇలాంటి సందర్భాల్లో దేవుని మనం శాసించకూడదు, యిక్కడ ఏలీయా దేవుని పని చేస్తున్నాడంతే.

దేవునికి విగ్రహారాధన అసలు గిట్టదని దానితోపాటు వచ్చే ఆచారాలు అల్లరితోకూడిన ఆటపాటలు దేవునికసలు గిట్టవని, ఆయన వాటిని ద్వేశిస్తున్నాడని గత పాఠంలో మనం నేర్చుకున్నాము. యూదులు ఆయనకు ప్రత్యేకమైన ప్రియమైన ప్రజలు. ఏ గుంపైనా అబద్ధపు దేవుళ్ళకు మ్రొక్కకుండ ఆరాధించకుండ దూరంగా ఉన్నారంటే వారు ఖచ్చితంగా ఇశ్రాయేలీయులే అయ్యుంటారు. ఏది ఏమైనా ఈ ఉత్తర రాజ్యాల్లోకి యరొబాము ద్వారా ఈ విగ్రహారాధన ప్రవేశ పెట్టబడింది. ప్రజలను ఆకట్టుకుంది, విపరీతంగా ప్రబలిపోయింది. యిక చిట్టచివరి కొసరు యెజెబెలు వివాహము చేసుకొని రాణియైన తరువాత, ఆమె (బయలు అషేరాల బయలు చెంత ఆడ వ్యక్తిగా సమానురాలు) ఆరాధనలను ప్రవేశపెట్టింది. ఒక ప్రక్క యెహోవా ఆరాధన మరో ప్రక్క బయలు ఆరాధనలు సమాంతరంగా జరగడం యెజెబెలుకు అసలు యిష్టం లేదు. యెహోవా ఆరాధనలు ఆ దేశంనుండి పూర్తిగా తుడిచిపెట్టాలని ఆమె తన గమ్యంగా నిశ్చయించుకొంది.

ఓ! ఆ దేశాన్ని భయంకరమైన క్యాన్సరు వ్యాధి లొంగదీసుకొంది. యెజెబెలు ఆమె సపరివారం ఆయా అషేరా ఆలయాల్లో భయంకరమైన అవినీతి అసహ్యమైన క్రియలు చేయడంలో నిమగ్నమైయ్యారు. సమరయ ప్రాంతంలో ఆషేరా లేదా (అష్టారోతు) ఆలయాలు అనేక నిక్షేపాల త్రవ్వకాల్లో బయటపడ్డాయి. ఈ ఆలయానికి సమీపంలో ఒక సమాధుల దొడ్డి (శ్మశానం) ఉంది. ఆ సమాధుల దొడ్లో అంతటా అనేక ఘటపాత్రలు లభించాయి. ఆ దినాల్లో పసిపిల్లలను బలియిచ్చిన సందర్భాలకు సంబంధించిన అవశేషాలు ఉన్నాయి. బయలు అషేరాల యాజకులు యాజకురాండ్రు, అధికార పూర్వకంగా పసికందుల్ని చంపేవారయ్యారు.

దేవుడు ఈ భయంకరమైన క్యాన్సర్‌లాంటిదాన్ని రూపుమాపమని ఏలీయాను పంపినాడు. యింతకు ముందు మనం గమనించినట్లు, ఒకవేళ డాక్టరు పేషంటుతో నీ కడుపులో ఏదో పెద్ద కణితి అతి శీఘ్రంగా పెరిగి పోతుంది అని చెబుతూ "సరే ఒక చిన్న ఆపరేషన్ (శస్త్ర చికిత్స) చేసి దాంట్లో చిన్న ముక్కను తీసి తర్వాత ఏమవుతుందో చూద్దాం" అని అంటాడా? అనడు గదా! డాక్టర్ అతనికి ఆపరేషన్ చేసి ఆ కణితిని పూర్తిగా తీసి వేయడమేగాక భవిష్యత్‌లో ఎలాంటి ప్రమాదం సంభవించకుండ యింకా దాని చుట్టు తయారైన ప్రమాదకరమైన కణాలు యితర ప్రాంతంలో అంతా శుభ్రం చేయడా? యింకా ఏం పర్వాలేదు అన్న నిశ్చయతకు రాడా.

చట్టం ప్రకారం, విగ్రహారాధికుల్ని ముఖ్యంగా వారి నాయకులను చంపి అంతం చేయడం రాజు బాధ్యత. అహాబు ఈ పనిచేయ లేదు, కాబట్టి దేవుడు ఏలీయాని పంపించాడు.

2 రాజులు 1వ అధ్యాయాన్ని బట్టి చూస్తే ఇది మరొక అక్షేపణను లేపుతుంది: "యిక్కడ ఈ మనుషులు ఒక ఆజ్ఞలకు శిరసావహించి పని చేస్తున్నారు. వాళ్ళు వ్యక్తిగతంగా బానిసలు కారు." ఈ కాపుదల కొంతమట్టుకే ఏదో ఒక్క సందర్భానికే పరిమితమైంది. ఈ రక్షణ లేక కాపుదల నాజీ మిలిటరీ సైంటిస్టులు అనుసరించిన విధానంలావుంది. వారు వారి వికారమైన శాస్త్ర ప్రయోగాలు మానవ దేహాలతో చేసేవారు. నాజీ మిలిటరి రక్షణ విధానమేమంటే వేలాది మంది యూదులను ఊచకోత కోసి అన్యాయంగా హతమార్చడమే. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న

కోర్టులు ఏమంటున్నాయంటే, దేశనాగరికత సదురు న్యాయానికి సంబంధించిన అధికరణలు అక్కడ మిలిటరీ అదుపు ఆజ్ఞలపై పూర్తిగా ఆధారపడియుండవలసిందేనని.

> [అహజ్యా ద్వారా చంపబడిన మనుష్యులు] ఏం చేయవలసి ఉండింది? వీరు సౌలు యొక్క కావలివారు లేక భటులు చేసినట్టు చేయవలసియుండేది. నోబు యొక్క యాజకులందరిని నరికివేయమని పంపినప్పుడు వారు అది దేవుని చిత్తానికి వ్యతిరేకంగా చేయడమనే సంగతి గ్రహించి ఆ ఆజ్ఞకు విధేయులవడానికి వ్యతిరేకించారు కదా!
>
> అధికారులుగాని, సైనికులుగాని వారి నాయకుల ఆజ్ఞలు ఎంతవరకు న్యాయమైనవి ఎంతవరకు వాస్తవమైనవి అని గ్రహించి అవి గనుక దేవుని దృష్టిలో పాప భూయిష్టమైనవి అని గ్రహించి జాగ్రత్తపడాలి.[11]

ఇశ్రాయేలు దైవికమైన రాజ్యం అని మనసులో నిశ్చయించుకొనండి. ఇశ్రాయేలీయుల యొక్క సాయుధ దళాలకు సర్వ సేనాధిపతి యెహోవాయే. ఆయన జారిచేసిన ఆజ్ఞలే సర్వ అధికారపరమైనవి వాటికి (రాజులు సైతంతో) లొంగవలసిందే. ఇశ్రాయేలీయుల సాయుధ దళాలు ముందుకురికి ఒక ప్రవక్తను చంపిగాని, సజీవంగా తీసికొనిరావాలన్నా గాని వారికి యెహోవా ఆజ్ఞ తప్ప మరే ఆజ్ఞ తెలియదు, వారే ఆజ్ఞకు కూడ వారు శిరసావహించరు. ఏలీయా వందలాది మంది అమాయకుల్ని వధించడం లేదు; అతను పాతాళ దురాత్మల సైన్య సమూహాలతో హోరా హోరి పోరాడి గెలుస్తున్నాడు కేవలం – దేవుని శక్తినాధారం చేసుకొని విజయ పరంపరలతో విజయోత్సాహంతో ద్విగుణీకృతమవుతున్నాడు.

అంతములో, 13వ వచనంలో ఒక వివేకవంతుడైన సైన్యాధిపతి కనిపిస్తున్నాడు: “ఇంకను రాజు ఏబదిమందికి అధిపతియైన యొకనిని వాని ఏబదిమందితో కూడ పంపెను.” మరి ఈ అధికారి కూడ అక్కడ కాలి మసైపోయిన 102 శవాలను జాగ్రత్తగా దాటుకుంటూ మరో ప్రక్క దేవుని శక్తిని శాసిస్తూ నడిచివుంటాడని ఊహించుకుందాం. ఏలీయాను సమీపించగానే అతను మోకాళ్ళ మట్టుకు వంగి యిలా బ్రతిమలాడినాడు:

> దైవజనుడా, దయచేసి నా ప్రాణమును నీ దాసులైన యీ యేబదిమంది ప్రాణములను నీ దృష్టికి ప్రియమైనవిగా ఉండనిమ్ము. చిత్తగించుము; ఆకాశమునుండి అగ్ని దిగి వెనుకటి పంచ దశాధిపతులను ఇద్దరిని వానివాని యేబదిమందితోకూడ దహించెను; అయితే నా ప్రాణము నీ దృష్టికి ప్రియమైనదిగా ఉండనిమ్మని మనవి చేసెను (13బి, 14 వచనాలు).

“నా ప్రాణము నీ దృష్టికి ప్రియమైనదిగా ఉండనిమ్ము” అనగా “నన్ను సజీవంగా వదిలిపెట్టు చంపవద్దు!” అని అర్థం.

“అప్పుడు యెహోవా దూత ఏలీయాతో – వానికి భయపడక వానితోకూడ దిగిపొమ్మని ఏలీయాకు సెలవిచ్చెను గనుక అతడు లేచి వానితోకూడ రాజునొద్దకు వచ్చెను” (15 వచనం). ఏలీయాకు సంకెళ్ళు వేశారా లేక బంధించారా? నాకు అనుమానంగావుంది. అతడు నాకంటే ముందు నడుస్తున్నట్లనిపిస్తుంది, కనిపిస్తుంది నాకు, అంతేకాదు అతని వెనుక యేబది ఒక్కమంది సైనికులు ఎంతో మర్యాద భావంతో దూరంగా నడుస్తున్నారు.

*ఏలీయా వాక్యాన్ని దృఢపరచుచున్నాడు:*

> అతడు వచ్చి రాజును చూచి – విచారణ చేయుటకు ఇశ్రాయేలువారి మధ్య దేవుడన్నవాడు లేడనుకొని నీవు ఎక్రోను దేవతయగు బయల్జెబూబునొద్ద విచారణ చేయుటకై దూతలను పంపితివే; నీవెక్కిన మంచముమీదనుండి దిగి రాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు అని చెప్పెను (16 వచనం).

ఏలీయా వర్తమానికులకు యిచ్చిన సందేశం యిదే. దేవుడు ఏలీయాతో యిలా అన్నాడు, అదే ఉన్నదున్నట్లుగా ఏలీయా వర్తమానికులకందిస్తున్నాడు. ఆ వర్తమానికులు కూడ అదే సందేశాన్ని రాజుకందిస్తున్నారు. ఇప్పుడు ఏలీయా రాజుతో అంటున్నాడు. ఆ సందేశం ఉన్నదున్నట్లుగానే ఉంది చెక్కు చెదర లేదు. దేవుని వాక్కు ఎన్నటికి మారదు.

ఏలీయా ఆ సందేశాన్నందించాడు వెంటనే నిష్క్రమించాడు. అతని బహిరంగ జీవితం అంతటితో ముగిసింది. అహాబు యెజెబెలులతో యిది అతని చివరి కలయిక. యిక ఎనిమిది అధ్యాయాల తర్వాతనే యెహు అనేవాడు యెజెబెలును, అహాబు యింటివారిని హతం చేశాడు, ఏలీయా మాత్రం దేవుడు తనకు చెప్పిందేదో చేసి ముగించాడు. “దేవుడు చెప్పాడంటే, దానికి అర్థముంది” అని చెప్పడం అతను చేసిన చిట్ట చివరి పని.

నీవు దేవుని వాక్యం మీద ఆధారపడగలవా? 17వ వచనంలోని మొదటి భాగాన్ని గమనించండి: “ఏలీయా ద్వారా *యెహోవా సెలవిచ్చిన మాట ప్రకారము* అహజ్యా చనిపోయెను.” (నొక్కి చెప్పింది నాది.) అహాబు తన కుమారునికి “అహజ్యా” అని నామకరణం చేశాడు. ఆ నామానికి అర్థమేమంటే, “యెహోవా స్థిరపరచబడినవాడు” కాని అతడు తన అవిధేయతవలన అతను తన పేరును “యెహోవా నాశనము చేయువాడు” అన్నట్లు చేస్తున్నాడు.

17వ వచనం చివరలో చాలా దుఃఖకరమైన విషయం నమోదు చేయబడివున్నది: “అతనికి కుమారుడు లేనందున యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏలుబడిలో రెండవ సంవత్సరమందు యెహోరాము అతనికి మారుగా రాజాయెను.” అహజ్యా సంతానం లేకుండ చచ్చిపోయాడు, అందుచేత అతని సోదరుడు సింహాసనానికి వచ్చాడు. ఈ విధంగా అహాబు కుమారుని జీవితం వృథాగ అర్ధాంతరంగా ఎంతో దుఃఖకరమైన సంక్షిప్తంగా మిగిలిపోయింది.

## ఆత్మీయ ఇశ్రాయేలు యొక్క వివేకవంతుడైన శిష్యుడు

ఈలాంటి దౌర్భాగ్యమైన దుఃఖకరమైన కథల్ని దేవుడెందుకు నమోదు చేస్తున్నాడు? మనం ఏం పాఠాలను నేర్చుకోవాలని ఆయన కోరుతున్నాడు? సరే ఇప్పుడు “ఆత్మీయ ఇశ్రాయేలులో వివేకవంతుడైన శిష్యుడెవరో” చూద్దాం. “ఆత్మీయ ఇశ్రాయేలు” అంటే సంఘాన్ని సూచిస్తుంది (గలతీయులకు 6:16; మొదలైనవి). “శిష్యుడు” ఒక క్రైస్తవుని సూచిస్తున్నాడు అంటే ఒక సంఘ సభ్యుడు అనవచ్చు (అపొస్తలుల కార్యములు 11:26 చూడు). “వివేకవంతమైన” అనే మాటకు అన్నింటిని అర్థంచేసుకోగల్గడం, పాఠాలను లోతుగా తరచి చూడగల్గడం, నేర్చుకున్న పాఠాల ప్రకారం జీవించడం అని అర్థం.

ఈ జరుగుచున్న కథాసరళి సంఘటనలలో ఒక కల్పిత వ్యక్తి, ఈ చివరినుండి ఆ చివరకు చలించుచూ, జరిగే విషయాలన్నిటినుండి ఆయా పాఠాలు వెలికి తీయడం గమనించవచ్చు. ఈ చూచేవాడు నేర్చుకోగల పాఠాలేంటి? యాకోబు యోహానులు వాళ్ళ

కోసం పాఠాలు సిద్ధం చేయబడ్డాయని తలచారు. ఒక సారి యేసు యెరూషలేముకు వెళ్ళడానికి సిద్ధపడుతుంటే, అక్కడి వర్తమానికులు ఆయన సమరయలోనే ఆ రాత్రి ఉండి పోవునట్లు ఆయనకు ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నించారు. ఆయన ఒక్క రాత్రే అక్కడ ఉండబోతున్నాడన్న సంగతి తెలుసుకొని అది వారికి అవమానంగా భావించుకొని ఆయనను చేర్చుకోలేదు. అప్పుడు యాకోబు యోహానులేమన్నారంటే, "ప్రభువా ఆకాశమునుండి అగ్ని దిగి వీరిని నాశనము చేయునట్లు మేమాజ్ఞాపించుట నీకిష్టమా అని అడిగిరి" (లూకా 9:54). 2 రాజులు 1లో ఉన్న వాక్య భాగం వారి సలహాలకు సంబంధించిన దాన్ని రుజువు చేస్తుంది. "ఎవరైనా తప్పులో ఉంటే, వాళ్ళని "కొట్టిపారేయండి" అన్న పాఠం ఈ అధ్యాయం చెబుతుందని వాళ్ళనుకున్నారు.

> ఆయన [యేసు] వారితట్టు తిరిగి వారిని గద్దించెను. [మరియు "మీరు ఎట్టి ఆత్మగలవారో మీరెరుగరు మనుష్యుల ఆత్మను రక్షించుటకే గాని నశింపజేయుటకు రాలేదనెను"] (లూకా 9:55, 56).

ఈ కథనుండి మనం నేర్చుకోబోయే పాఠం అది *కాదు*.

ఈ సంఘటననుండి అనేక పాఠాలు నేర్చుకోవచ్చు: ప్రభువును ఎవరైతే నమ్ముకుంటారో వారు ఆయన ద్వారా కాపాడబడతారు; ఎవరైతే ప్రభువు సేవ చేస్తారో వారిదే చివరి విజయం; ఇక్కడ మనం మూడు పాఠాల పై మన దృష్టివుంచుదాం:

*యిక్కడ ఈ వివేకవంతుడైన శిష్యుడు ఏమని నేర్చుకుంటున్నాడంటే, ఎవరు కూడ దేవుని వాక్కు వినలేనంత ముసలివారు కాదు అని.* దేవుని వాక్కు తనను నడిపించడానికి ఏలీయా సంసిద్ధుడైయున్నాడు. మనం ఏ వయస్సువారమైనా సరే మనమెల్లప్పుడు ఆసక్తిగా స్పందించుటకు సంసిద్ధులమైయుండాలి. మనం దేవుని వాక్యాన్ని చదవాలి, ధ్యానించాలి, విధేయత చూపించాలి.

ఏలీయావలె అహజ్యా యెహోవా వాక్కును కోరుకో*లేదు*. దానికితోడు అతను ఎక్రోనునుండి వాక్కును కోరుకున్నాడు. దురదృష్టవశాత్తు ఈ రోజుల్లో కూడ కొంతమంది దేవుని వాక్యం కాక మరేదో కావాలని మూలాధారం కోసం వెతుక్కుంటారు.

కొంతమంది మూఢ నమ్మకాలు అనే ఎక్రోను దగ్గరకెళతారు "బయల్జెబూబుకు సంబంధించిన యాజకులంతా సోదె చెప్పి డబ్బు సంపాదించే వ్యాపారంలో మొదటినుండి ఆరితేరినారు. మనం భవిష్యత్ గురించి ఏమి తెలుసుకోవలసియున్నదో దాన్నంతా దేవుడు బైబిల్లో వ్రాసియుంచాడు, కాని కొందరికి అది చాలదు. ఈ రోజుల్లో సోది చెప్పడం చెప్పించు కోవడం మామూలై పోయింది. యిది అనేక రీతులుగా ప్రబలింది – హస్త సాముద్రికము, చిలక జోష్యం, జ్యోతిష్యం, ఒక్క అమెరికాదేశంలోనే 10,000 మంది జోతిష్యులు, 175,000 మంది అప్పుడప్పుడు పనిచేసేవాళ్ళు ఉన్నారు. అనేక వార్తాపత్రికలు రాశీఫలాలు అంటూ గగ్గోలు పెడుతున్నాయి, పాఠకుల్లో చాలా మందికి వారి రాశి ఏంటోబాగుగా తెలుసు. ఇదంతా ఏదో "ఎగతాళిగా" – ఈ గూఢ లోకముతో అమాయకులు పరిహాసము చేయబడుదురు (నేను ఈ మధ్యనే విన్నాను ఓహుజా బోర్డు ఆట అమెరికాలో విస్తారంగా అమ్ముడుబోతుంది ఇతర వాణిజ్యాలను తలదన్నినంతపని చేస్తోంది).

ఈలాంటి చెడుమార్గాలను శక్తి పూజలను అనుసరించుట ద్వారా మనం నిప్పుతో

చలగాటం ఆడినంతపని చేస్తున్నాం. మనం అనుకున్నట్లు వీటన్నిటివెనుక ఎలాంటి అపురూప శక్తి లేదు అని గ్రహించాలి. తద్వారా వచ్చే ఫలితాలను సహజంగా మనసును ఆకట్టుకునేట్లు వివరించవచ్చు. రోజు సహజంగా జరిగేవాటికంటె యిదేమి ఎక్కువకాదని నిరూపించవచ్చు కాని మనం వాటితో ప్రయోగాలు చేయడం ద్వారా సైతానుకు ద్వారాలు బార్లా తెరుస్తున్నాం – బయల్జెబుబు సంబంధిత విషయాలు భవిష్యత్తు గూర్చి ఎక్రోనును విచారించడంలో తప్పేమి కనబడలేకపోవచ్చు. కాని బయల్జెబుబును చేరి పూనకాలు విచారించడం అనేది సైతాను శక్తులు దుష్టశక్తులతో చేయి కల్పినట్టే. పాత నిబంధన కొత్త నిబంధనలు ఈ విషయాన్ని ఖండిస్తున్నాయి (లేవీయకాండము 19; ద్వితీయోపదేశకాండము 18; అపొస్తలుల కార్యములు 19 చూడు). ఈ రోజున దేవుడే స్వయంగా అంటున్నాడు "మీరు నక్షత్రాలను, జోతిష్యాన్ని, ఏవేవో చిలక జోష్యం కార్డులను ... ఓజు బోర్డు ఆటల అండ జేరడం విచారించడానికి ఆత్మీయ ఇశ్రాయేలులో దేవుడు లేడనుకున్నారా?"

కొంతమంది మానవుని తర్క జ్ఞానంతో ఎక్రోనును విచారిస్తున్నారు. వాళ్ళంటారు శాస్త్రంలో అన్నిటికి జవాబువుందంటారు. మరి కొందరు భవిష్యత్‌కు ద్వారాలు తెరవడానికి ప్రాపంచిక విద్య ఒక తాళపు చెవిగా పనికొస్తుంది అని అంటారు. మానవుని హేతువు సరైన మార్గంలో పడితే సరైన సాధనంగా పనికిరావచ్చు. ఎంతైనా మనిషే దానికి యజమాని కాబట్టి అది ఎంతో క్రూరమైంది, మోసకరమైంది ఎంతో నిరుత్సాహ కరమైన విషయం. "నీవు నీ సమస్య పరిష్కారాలకోసం నిరుత్తరుడైన మనిషివైపు చూడ్డానికి, ఆత్మీయ ఇశ్రాయేలులో దేవుడు లేడనా?"

అవతలవాళ్ళు ఏమైన చేయనియ్యండి, *మనం* మాత్రం దేవుని వాక్యానికి విధేయులమవదాం.

> *నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయంతో యెహోవాయందు నమ్మికయుంచుము, నీ ప్రవర్తన అంతటిని* ఆయన *అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును* (సామెతలు 3:5, 6; నొక్కి చెప్పింది నాది).

*దేవునికి వ్యతిరేకమైనదేదో దాన్ని అసహ్యించుకోలేనంత ముసలి వాళ్ళం మనమేమి కాదని వివేకవంతుడైన శిష్యునికి బాగా తెలుసు.* మనం ఏలీయా జీవితంలోకి ఒక్కసారి తొంగి చూచినట్లయితే ముఖ్యంగా దుష్టత్వాన్ని దేవుడు ఎలా శిక్షిస్తాడో అన్న విషయాన్ని చూచినట్లయితే, పాత నిబంధన ఎంత సత్యమైనదో, నిత్య విలువలు కలదో అన్న విషయాన్ని గుర్తించగలం. యిక దాని తర్వాత నిబంధనలు దాని ముందు నిలువవని నిశ్చయించుకుంటాం.

పాత నిబంధనలో దేవుడు ఒక జనాంగంతో వ్యవహరించేటప్పుడు (ఇశ్రాయేలుతో) ఆయనకు వారి పరిశుద్ధత ఎంతో ముఖ్యమైన విషయంగా ఉన్నది. ఈ లోక రీత్యా కొన్ని శిక్షలు అంటే వెంటనే ఆకాశంనుండి అగ్ని దిగి రావడం ఒక రకమైన దృశ్యం. యేసు, యాకోబు యోహానులతో అన్న విషయాన్ని చూస్తే యిది సత్యం కాదని తెలుస్తుంది. పౌలు యిలా వ్రాశాడు, "ప్రియులారా, మీకు మీరే పగ తీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి – పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడు" (రోమీయులకు 12:19). అది భ్రష్టుపడిన సంఘము భిన్న తత్వాలపై కత్తి ఝుళిపించింది, తాత్కాలికంగా

శిక్షించడం, భయపెట్టడం చేసింది. ప్రతీకారం చేయడం దాని హస్తాల్లోకి తీసుకోవడం చాలా తప్పయిన విషయం.

అంటే దీని అర్థం ఏలీయా విశ్వసించినట్టు మనం ఖచ్చితంగా విశ్వసించరాదనా, మనం ఒక ప్రక్క దేవుని వాక్యాన్ని ప్రేమించకుండ మరో ప్రక్క దుష్టత్వాన్ని ద్వేషిస్తూ దైవికపరంగా ఎదుర్కోవడం అంటే సాధ్యమా? అలా కుదరదు. మన సవాలేమంటే, యేసు చేసినట్లు నీతిని ప్రేమిస్తూ, అవినీతిని ద్వేషించడం చేయాలి (హెబ్రీయులకు 1:9). పాపులను ప్రేమిస్తూ వారికి సహాయంచేయడానికి పాటుపడదాం, పాపంతో తప్పుతో ఏలాంటి రాజీపడకూడదన్న విషయాన్ని మనం బాగా గ్రహించాలి.

*దేవుని చిత్తాన్ని జరిగించడానికి కావలసినంత వృద్ధాప్య స్థితిలో ఎవరూ ఉండరని ఈ వివేకవంతుడైన శిష్యుడు తెలుసుకుంటున్నాడు.* ఈ "వృద్ధుడైన" ఏలీయా కథ ఎంతో సంక్షిప్తంగా ఉంది, దాంట్లో కొన్ని ఘట్టాలు మాత్రమే ఉన్నాయి, అయినప్పటికి ఏలీయా దేవుని పని చేయడానికి యింకా సంసిద్ధుడైన సేవకునిగానే నిలిచియున్నాడు, దేవుని సింహాసనం ముందు నిల్చుండి దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి ఏలాంటి ఆడంబరం లేని సేవకునిగా సిద్ధహస్తుడైయున్నాడు. అతని జీవితం ముగింపులోనికి వస్తున్నప్పటికి అతనిలో నిరుత్సాహం చోటుచేసుకోలేదు.

మరి ఈ రోజుల్లో మనం చూస్తున్న సంగతేమంటే, "సంఘానికి కూడ తలనరిసి వృద్ధాప్య లక్షణాలోస్తున్నాయి." ప్రజలు ఆరోగ్యంతో ఎక్కువ కాలం జీవిస్తున్నారు. వారు పదవి విరమణానంతరం కూడా ఎన్నో సంవత్సరాలు ఆరోగ్యవంతంగా జీవిస్తున్నారు. వారిని కొందరేమంటున్నారంటే "టైర్డ్ కాని రిటైరయినవారు" (అంటే అలసి పోని) – ఒకసారి జీవశాస్త్ర పండితుడు ఆ మాట ఎంతో సంక్షిప్తంగా వాడినాడు ("OPALS") అన్న ఇంగ్లీష్ పదం. ఆ ప్రతి అక్షరానికి ఒక వివరణయున్నది: వృద్ధులైన ప్రజలు ఎంతో చురుకైన జీవిత విధానాన్ని కలిగియున్నారు. (*Older People with an Active Lifestyle.*) ఈ విధంగా ఈ పరిణిత, ఈ సామర్థ్యం, ఈ శక్తి ప్రభువు కోసం వినియోగించగలిగితే ఎంత మేలుకరంగా ఉంటుంది. దేవుని సేవ అనేది కేవలం యువకులకే పరిమితం కాదు, అది మన అందరికి.

యిక్కడ ఏలీయాను ఈ కథలో చూసినట్లు బైబిల్లోని వీరులు సైతం గౌరవప్రదమైన పెద్ద వయస్కులే. ఏలీయా కీర్తనలు 71:17, 18లో ఆత్మీయతను పూర్తిగా ఆకళింప చేసుకొనియున్నాడు:

> దేవా బాల్యమునుండి నీవు నాకు బోధించుచువచ్చితివి ఇంతవరకు నీ ఆశ్చర్యకార్యములు నేను తెలుపుచునే వచ్చితిని. దేవా, వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు పుట్టబోవువారికందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తల నెరసి వృద్ధునైయుండు వరకు నన్ను విడువకుము.

మోషే కూడ దేవుని మరొక గౌరవ ప్రదమైన వయస్కుడు. ఇశ్రాయేలీయులను బానిసత్వం నుండి బైటకు నడిపించినప్పుడు 80 సంవత్సరాల వృద్ధుడే – అతని యాత్ర ముగిసే సరికి అతనికి 120 ఏళ్ళ వయసునిండింది. దానియేలు ఒక యువకునిగా ఉన్నప్పుడే సింహాల బోనులో పడ్డట్టు చెబుతారు! కాని అతని జీవితాన్ని కాలక్రమానుసారంగా చూచినట్టయితే, అతను సింహాల గుహలో పడవేయబడింది వృద్ధాప్యంలోనే. అతడు సంవత్సరాలుగా దేవుని

సన్నిధిలో నిలబడి ఆయనకోసం పని చేసి చేసి శరీరం చిక్కిశల్యమైనది గనుక దానియేలు సింహపు బోనులో పడవేయబడినప్పుడు అతనిని సింహాలు తినలేదని హాస్యంగా కొందరు చెప్పారు.

ఈ రోజు మన సమాజంలో ఎంతో మంది దేవుని సేవకు సమర్పించుకున్న వయో వృద్ధులు యిప్పటికి ఉన్నారు. వారి విషయం మనం దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలి. వారు మన మధ్య ఉండడం, వారి సేవా విధానం మనకెంత ఆదర్శంగా ఆదరణగా ఉంది![12] మనం కూడ మన వయసును లెక్క చేయక దేవుని చిత్తాన్ని జరిగించడానికి త్వరపడుదముగాక!

## ముగింపు

కొంత మంది ఏమంటారంటే, ఈ కథలో అగ్ని ఉన్నది అది పాత నిబంధనకు చెందినది. అయినా ఈ రోజుల్లో అలాంటివేమియు లేవుగా అంటారు. ఈలోక సంబంధమైన శిక్ష అనేది సంఘానికి దేవుడిచ్చేది మామూలేనంటూ మోసపోవద్దు. అగ్ని అనేది యిప్పటికి దేవుని విధానమే. ప్రభువు న్యాయాధిపతిగా ఈలోక అంతమందు వచ్చినప్పుడు భక్తిహీనుల మీదకు దిగివస్తుంది సుమా!

> ... ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతోకూడ పరలోకమునుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచుచువారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే (2 థెస్సలొనీకయులకు 1:7–8).

మనం ఆ చివరి యేబై గుంపు సైన్యాధిపతివలె వివేకులంగా ఉందుముగాక. అతడు తన ఎదరుగా ప్రత్యక్షంగా కాలిన 102 మంది బొగ్గుల్లా కాలి పడిపోయినవారిని దాటుకుంటూ వెళుతున్నప్పుడే ఒక విషయాన్ని గ్రహించాడు, యిక తాను ఆ దైవ సేవకుని కృపపై ఆధారపడక పోతే లాభం లేదని వెళ్ళి అతని కాళ్ళమీద పడిపోయాడు – ఔను అతనికి కృప చూపించబడింది.

యేసు నశింపజేయటానికి రాలేదు గాని రక్షించడానికి వచ్చాడు. ఆయన నీకోసం నాకోసం మరణించియున్నాడంటే మనలను రక్షించడానికే. ఆయనిలా అన్నాడు, "నీవు గనుక *మారుమనస్సు* పొందనట్లయితే నీవును అలాగే నశిస్తావు" (లూకా 13:3; నొక్కి చెప్పింది నాది). నీవు సిలువ చెంత మోకరిల్లి యిలా చెప్పలేవా, "ప్రభువా నేను పశ్చాత్తాపడుచున్నాను. నా మార్గాలను నేను మార్చుకుంటాను. నీ చిత్తాన్ని నేను జరిగించాలని నేనిష్టపడుచున్నాను. ప్రభువా నా జీవితాన్ని నీ దృష్టిలో ఎంతో విలువైనదగా ఉండనీయండి"?

---

సూచనలు

[1]ఇది యూదులు అనుసరించే కాలకొలమానం ప్రకారమైనది. ఒక్క భాగం పరిమాణంగా తీసుకొని అంతటిని కొలవడానికి వినియోగిస్తారు. మనం గ్రహించుకొనేంతవరకైతే అతను ఒక సంవత్సరంకంటె కొంచెం ఎక్కువ కాలం పరిపాలించాడు. [2]వాస్తవానికి 1 మరియు 2 రాజులు గ్రంథాలు కలిసి ఒకే గ్రంథం ఒకే పుస్తకం. సెప్టుజెంట్ అనువాద కర్తలు వారి అనుకూలత కోసం దీన్ని

రెండు గ్రంథపు చుట్టలుగా విభజించారు. ఒక విధంగా చెప్పాలంటే దీన్ని వారు కొంత అనాలోచనగా చేసినట్లున్నారు ఎందుకంటె ఎక్కడ ఈ విభజన జరిగిందో అన్నది అర్థం కావడం లేదు. [3]దావీదు కాలంనుండి యిదే విధానంగావున్నది (2 సమూయేలు 8:2). [4]2 రాజులు 3:4–27 ఈ తిరుగుబాటును గురించిన పూర్తి వివరణ అందిస్తుంది. [5]ఏ వ్యక్తి అయినా తనదని వాదించేవాడు ఆజ్ఞాని అని అనవచ్చు. [6]ఇది వ్రాసినవారు విలియం జీ గోల్డింగ్. [7]మీ వ్రేళ్ళతో దాని పరిమాణాన్ని (సైజును) గుర్తించుము. [8]ఇది అతని వ్యక్తిత్వానికి సంబంధించినా సరే లేక అతని దుస్తులకు సంబంధించినదైనా అయ్యుండవచ్చు. జెకర్యా 13:4; మత్తయి 3:4 చూడు. [9]"ఏలీయా"ను పిలవడంలో అతను మనఃపూర్వకంగా "ఒక దైవ జనుడు" (అది ప్రవక్త యొక్క నామాల్లో ఒక నామం), లేక ఆ మాట ఎగతాళిగా అన్నాడా? బహుశ తర్వాతదే అయ్యుండవచ్చు. [10]చూడ్డానికది మామూలు మెరుపుకాదు. ఈ ఉరుము మెరుపులు ప్రజల్ని చంపగలవు, కాని వారిని "దహించి వేసింది" మనం యిక్కడ చెప్పలేం.

[11]Josephus, *The Life and Works of Flavius Josephus*, trans. William Whiston (Philadelphia: John C. Winston Co., 1957), 277, n. [12]బహుశ మీరు స్పష్టమైన ఉదాహరణలను యివ్వ కోరుకొనవచ్చు.

## దృశ్య సాధనాల-నోట్స్

ఈ పాఠంలో మొదటి భాగం అంతటిలో ఒక పెద్ద కార్డు **"నేను వయోవృద్ధుడనని ఎవరంటారు"** అన్న మాటలు వ్రాసి అందరికి కనబడెటట్లు ప్రదర్శించుము. యిక చివరి భాగానికై మూడు రకాల కార్డులను వాడుము **"దేవుని వాక్యాన్ని వినుము," "దేవునికి వ్యతిరేకమైన దాన్ని ద్వేషించుము,"** మరియు **"దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు త్వరపడుము."**

## పాఠం యొక్క సంక్షిప్త వర్ణన

**పరిచయం**

A. 2 రాజులు 1వ అధ్యాయం ఏలీయా జీవితంలో ఒక చిన్న సంఘటనను తెల్పుతుంది.
   1. మనం 1వ అధ్యాయం విడిచిపెట్టామంటే మన పఠనాభ్యాసమంతా వృథా అవుతుంది.
   2. యిక్కడ ఈ పాఠంలో మనం ఏలీయా జీవితం మీద చూచే గ్రంథభాగాలు వేరే పాఠాల్లో కనబడవు.
   3. ఇక్కడ మనం కొన్ని భాగాలు అనగా అర్ధాంతరంగా వదిలిపెట్టిన భాగాలను సరిచేయవలసియున్నది.

B. ముగ్గురు వ్యక్తుల్ని చూద్దాం. ఇద్దరు ప్రస్తుతం ఈ పాఠంలో కనిపిస్తారు. మూడవ వ్యక్తి ప్రేక్షకుల్లో కనబడతాడు.

**I. ఉత్తర ప్రాంతపు ఇశ్రాయేలు యొక్క తిరుగుబడే పరిపాలకుడు (1:1–9)**

A. ఇక్కడ ఆ తిరుగుబాటు దారుడు అహాబు కాదు, అతని కుమారుడైన అహజ్యా (1 రాజులు 22:37, 38, 40). అహజ్యా గురించి మూడు విషయాలు చూద్దాం:
   1. అతడు గతాన్ని విస్మరించాడు (1 రాజులు 22:51–2 రాజులు 1:1).
      a. ఏలీయాకు సంబంధించిన గత చరిత్రనుండి

అహజ్యా అనేక సత్యాలు నేర్చుకొనవలసివుంది కాని అహజ్యా మనసుంచలేదు, నేర్చుకోలేదు కూడ (1 రాజులు 22:51-53).

b. అతడు తన పరిపాలన మొదలు బెట్టిన దినంనుండి అనేక సమస్యలు తలెత్తాయి (2 రాజులు 1:1). ఇక్కడ దైవ ప్రేరేపితుడైన రచయిత, అహజ్యా పరిపాలనలోని చివరి సంగ్రహ చరిత్రలో జరిగిన ఒకే ఒక చిన్న సంఘటనను వివరించడానికి ఆసక్తి కనబర్చాడు.

2. అతడు ఆ గొప్ప వైద్యుని కించపర్చాడు (2 రాజులు 1:2-4).

a. అహజ్యా కిటికీగుండ పడి తీవ్రంగా గాయపడ్డాడు (2 వచనం). బహుశ అతన్ని యెహోవా వైపునకు మళ్ళించడానికి అది జరిగివుండవచ్చు (కీర్తనల 119:71). అతడు ఆ గొప్ప వ్యక్తిని కించపరచడం గాక బయల్జెబూబును కలవడానికి వర్తమానికులను పంపించి తాను రోగంనుండి కోలుకుంటాడా లేదా అడగమని పంపించాడు (2 వచనం).

(1) "బయల్జెబూబు" అనగా "ఈగల దేవుడు" అని అర్థం. అంటే విసికించేవాడు లేదా విసుగుదల నుండి విరమం కలిగించగల సమర్థుడు అని.

(2) బయల్జెబూబు స్వస్థతకు సంబంధించిన వాడు (గమనించు మత్తయి 12:22-28).

b. అహజ్యా యిక ఆరోగ్యం కోలుకోడు అంటూ చెప్పడానికి ఏలీయాను దేవుడు పంపించాడు (3, 4 వచనాలు; దీని వెనుక ఉన్న వాస్తవమేమంటే అహజ్యా ఎన్నటికి మారుమనస్సు పొంది ఆయన యొద్దకు రాడు).

3. ప్రవక్తను భయపెట్టడానికి ప్రయత్నించాడు (2 రాజులు 1:5-9).

a. వర్తమానికులు వచ్చి ఏమి సంభవించినదో చెప్పేసరికి, అతడు తప్పక ఏలీయా అయుంటాడని అతడు గ్రహించాడు (5-8 వచనాలు).

b. ఏలీయాను తీసుకొని రమ్మని ఏబదిమంది బలగాన్నిచ్చి ఒక సేనాధిపతిని పంపించాడు (9 వచనం).

B. ఇది అహజ్యా పశ్చాత్తాపపడడానికి దేవుడిచ్చిన అవకాశం. చావు సందేశాన్ని తెచ్చిన వర్తమానికుని మాటలకు అవతల వ్యక్తి స్పందించి, ఆగి అలోచించినట్లయితే, యింకేదియు ఆలోచింప చేయలేదు. దానికి తోడు, అహజ్యా మండిపడ్డాడు.

**II. ఉత్తర ఇశ్రాయేలులోని శక్తివంతుడై ప్రవక్త (1:9-17).** ఏలీయా వృద్ధుడైనాడు, అయినప్పటికి ఇశ్రాయేలులో ఆయన దేవుని మనిషి. అతని గురించి మూడు విషయాలు నేర్చుకుందాం:

A. దేవుని చిత్తమేంటో తెలియజేయగలవాడు (3, 4 వచనాలు).

B. దేవుని పని చేసినవాడు (9–15 వనాలు).

1. అగ్ని వచ్చి ఆ యేబది ఒక్క మందిని దహించి వేసింది (9, 10 వచనాలు).
2. అహజ్యా ఇంకా యేబదియొక్క మందిని పంపినాడు వారిని సైతం అగ్ని దహించివేసింది (11, 12 వచనాలు). ఈ సారి దాన్ని ప్రత్యేకించి "అది దైవాగ్ని" అని గ్రహించారు. ఏలీయా దేవుని పనిచేయుచున్నాడు.
3. సైన్యాధిపతి చివరిగా ఒక వివేకవంతుడై తప్పించుకోగల్గినాడు (13, 14 వచనాలు). ఏలీయా అతనితో రాజును కలుసుకోడానికి వెళ్ళినాడు (15 వచనం).

C. అతడు వాక్యాన్ని స్థిరపరచాడు (16, 17 వచనాలు).

1. ఏలీయా రాజుకిచ్చిన సందేశంలో ఎలాంటి మార్పులేదు (16 వచనం); దేవుని వాక్యం ఎన్నటికి మారదు. దేవుడు తనను ఏ పని చేయమని చెప్పినాడో దాన్ని ఏలీయా చేశాడు; చివరకు అతని బహిరంగ పరిచర్య ముగిసింది.
2. అతడు చస్తాడు అని దేవుడు సెలవిచ్చిన రీతిగా అహజ్యా మరణించాడు (17 వచనం); దేవుని వాక్కు నిశ్చయమైనది.

## III. ఆత్మీయ ఇశ్రాయేలు యొక్క వివేకవంతుడైన శిష్యుడు

A. ఈ విషాదకరమైన ఈ చిన్న కథనుండి దేవుడు మనకు పాఠాలు సిద్ధం చేసి యుంచాడు (రోమీయులకు 15:4; 1 కొరింథీయులకు 10:11). అంటే దీని అర్థం మనతో ఏకీభవించనివారి మీద అగ్ని దిగివచ్చునట్టు మనం కోరుకోవడం *కాదు* సుమా (లూకా 9:54–56). ఇంతకంటె కూడ ఈ వివేకవంతుడైన శిష్యుడు యిక్కడ కూడ మూడు పాఠాలు నేర్చుకొంటున్నాడు:

1. మనం దేవుని వాక్యాన్ని లక్ష్యపెట్టలేనంత వృద్ధులం కాదు.
   a. ఏలీయా వృద్ధుడైనప్పటికి "యెహోవా వాక్కు కోసం" కనిపెట్టినాడు.
   b. అహజ్యా యెహోవా వాక్కు *కంటే* ఎక్రోనును కోరినాడు.
      (1) ఈ రోజుల్లో కూడ దేవుని వాక్కుని సమీపించడం కాదుగాని ఎక్రోను అనే మూఢ నమ్మకాల మీద ప్రజలు మనసు కల్గియున్నారు: జ్యోతిష్యం, చిలకజోష్యం, ఓజెబోర్డు ఆట మొదలైనవి. ఇదంతా ఏదో "ఎగతాళి" అనే పేరున జరుగుచున్నవి, అంటే సైతానుకు మన మనస్సు ద్వారాలు బోర్లగా తెరుస్తున్నామన్న మాట. పాత నిబంధన, క్రొత్త నిబంధనలు యీ విధానాలను ఖండిస్తున్నాయి (లేవీయకాండము 19; ద్వితీయోపదేశకాండము 18; ఆదికాండము 19).
      (2) కొందరేమో మానవ వివేచనయను ఎక్రోనుకు వెళుతుంటారు:

వారంటారు శాస్త్రం, ఈ లోక సంబంధమైన విద్య ఉంటేచాలు అన్నింటికి జవాబు లభిస్తుంది అంటారు (సామెతలు 3:5 6).

2. దేవునికి వ్యతిరేకమయిన దాన్ని మనం ద్వేషించలేనంత వృద్ధులమేమి కాదు.
   a. దుష్టత్వం మీద దేవుని శిక్షను గమనిస్తున్నట్లయితే మనకు ఏది తాత్కాలికమైనదో (పాత నిబంధన ప్రకారం) లేదా ఏది నిత్యమైనదో అర్థమవుతుంది.
      (1) దేవుడు మహా గొప్ప జనాంగాన్ని కాపాడుచున్నాడు. ఈ జనాంగం ద్వారానే మెస్సీయ వస్తాడు. వీరిని కాపాడ్డానికి భౌతికంగా శిక్ష ఆవశ్యకమైనది.
      (2) అదిగాదు అసలైన విషయం.
   b. అంటే దుష్టత్వం గూర్చి ఏలీయా ఎంత బలంగా నమ్మినాడో మనం కూడ నమ్మకూడదని కాదు. మన దుష్టత్వాన్ని ద్వేషించాలి, మంచిని ప్రేమించాలి (హెబ్రీయులకు 1:9; మొదలైనవి)!
3. దేవుని చిత్తాన్ని నెరవేర్చలేనంత వృద్ధులెవరు లేరు.

**ముగింపు**

A. అవిధేయత మీద అగ్ని తప్పక కురుస్తుంది – ఈ జీవితంలో కాదు, యేసు వచ్చినప్పుడు (2 థెస్సలొనీకయులకు 1:7–9).

B. ఆ మూడవ సేనా నాయకునిలాంటి జ్ఞానం మనము కలిగియుందుముగాక; దేవుని కరుణకోసం ఆయన పాదాలపై పడదాం. దేవుడు ఏలీయాను కరుణించిన రీతిగా మన మీదకూడ తన కరుణ చూపుతాడు.